

|| ॐ || శ్రీ గురుచరణ కమలేభ్యో నమ: || 卐 ||

# మకర సంక్రాంతి

**బుధవారం, తేదీ. 14.01.2026**

శ్రీ నిఖిల్ చేతనాకేంద్రం హైదరాబాద్ (తెలంగాణ)

పర్వకాల సమయము మధ్యాహ్నం 03:06 నిమిషాల నుంచి సూర్యాస్తమం వరకు

ఈ సంవత్సరము అనగా శాలివాహన శకము 1947, పౌష్య కృష్ణపక్ష ఏకాదశి బుధవారం, తేదీ 14.1.2026 మధ్యాహ్నం 3.06 నిమిషాలకు సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. అందుకని ఈ పర్వాన్ని మధ్యాహ్నం 3.06 నిమిషాల నుంచి సూర్యాస్తమం వరకు జరుపుకొనుటకు యోగ్యమైనది.

సంక్రాంతి పర్వకాలంలో జన్మ నక్షత్రం ఫలముల అనుసరించి ఈ క్రింది కార్యాములను చేసిన ఎడల విశేష ఫలదాయకం పొందగలరు.

| S. No | జన్మ నక్షత్రం | చెయ్యవలసినవి | చెయ్యకూడనివి | ఉపాసన మంత్రము |
|---|---|---|---|---|
| 1 | అశ్విని, భరణి, కృతికా, రోహిణి, మృగశిర, ఆరుద్ర | ఏడు గుర్రాలు కలిగిన సూర్య భగవానుడి ప్రతిమ దానం చేయాలి లేదా స్పటిక శివలింగం పైన నాగుపాముని ఉంచి దానం చేయాలి. | పసుపు రంగు వస్త్రాలు ధరించరాదు. కుంకుమపువ్వు తిలకం పెట్టుకోరాదు. | సూర్య అథర్వశీర్షం పాఠం చేయాలి. |
| 2 | పునర్వసు, పుష్యమి, ఆశ్లేష | పులి మీద కూర్చున్న దుర్గాదేవి ( వైష్ణవి దేవి) ప్రతిమను దానం చేయాలి. కుమారికకు కుంకుమ పువ్వు తిలకం పెట్టి పాయసం దానం చేయాలి. | పసుపు రంగు వస్త్రాలు ధరించరాదు. ముత్యాలు ధరించరాదు. సర్పము వాటికి సంబంధించిన విగ్రహాలు దానం తీసుకోరాదు. | ఆదిత్య హృదయ స్తోత్రం పాఠం చేయాలి. |
| 3 | మఖ,పూర్వఫాల్గుణి,ఉత్తర ఫాల్గుణి, హస్త, చిత్త, స్వాతి. | ఆవులకు గో గ్రాసం ఇవ్వాలి. కుంకుమపువ్వుతో తిలకం పెట్టుకోవాలి. పాయసం తినాలి. | పసుపు రంగు వస్త్రాలు ధరించరాదు. ముత్యాలు వేసుకోరాదు. మందార పూలు ఉపయోగించరాదు. | " ఓం హ్రీం ఘృణి: సూర్యాయ ఆదిత్యాయ నమ: " ఈ మంత్రము 12 మాలలు జపం చేయాలి. |
| 4 | విశాఖా, అనురాధ, జ్యేష్ఠా. | నువ్వులు నింపిన పాత్రను దానం చేయాలి. ఏదైనా ఇంటికి సంబంధించిన వస్తువులు (గృహోపకరణాలు) దానం చేయాలి. వస్త్రం దానం చేయాలి. 13 గుర్రం విగ్రహాలు దానం చేయాలి. | పసుపు రంగు వస్త్రాలుధరించరాదు. ముత్యాల వేసుకోరాదు. మందార పూలు ఉపయో గించరాదు. ఈరోజు స్టీలు పాత్రలు దానం తీసుకోరాదు అలాగే వస్త్రాలు కూడా దానం తీసుకోరాదు. | చక్షుష్మతి స్తోత్రం 12 సార్లు పాఠం చెయ్యాలి. |
| 5 | మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ, శ్రవణ, ధనిష్ట, శతభిషం. | నల్ల రంగు లేదా నీలిరంగు వస్త్రం పైన స్టీలు పాత్ర పెట్టి నువ్వులతో దానం చేయాలి మరియు కుంకుమపువ్వు కూడా దానం చేయాలి. | పసుపు రంగు వస్త్రాలు ధరించరాదు. ముత్యాలు వేసుకోరాదు. మందార పూలు ఉపయోగించరాదు. కుమారి పూజ చెయ్యరాదు. పాయసం తినరాదు మరియు దానం కూడా చేయరాదు. | " ఓం భాస్కరాయ చ విద్మహే సహస్ర కిరణాయ ధీమహీ తన్నో సూర్య ప్రచోదయత్ " ఈ మంత్రాన్ని 13 మాలాలు జపం చేయాలి. |
| 6 | పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి. | రాగి పాత్రలో కించిత్ బంగారం దానం చేయాలి. ఇంటికి సంబంధించిన రాగి లేదా స్టీల్ పాత్రలు దానం చేయాలి. కుమారికకు పాయసం దానం చేయాలి మరియు పసుపు రంగు వస్త్రాలు దానం చేయాలి. | పసుపు రంగు వస్త్రాలు ధరించరాదు. ముత్యాలు వేసుకోరాదు. మందార పూలు ఉపయోగించరాదు. వస్త్రాం, గుర్రము, ఆవు మరియు ఎటువంటి విగ్రహాలు దానం తీసుకోరాదు. | బంగారు సూర్యుని ప్రతిమా ఎదురుగా 108 సార్లు సూర్య అథర్వ శీర్షం పాఠం చేయాలి. తర్వాత ఆ సూర్య ప్రతిమను దానం చేయాలి. |

**దాన సంకల్పం-** దేశ కాలౌ సంకీర్త్య, మామ ఆత్మన: సకల పురాణోక్త ఫల ప్రాప్తయే శ్రీసావిత్ర్య ప్రీతి ద్వారా సకల పాపక్షయ పూర్వక స్థిర సౌభాగ్య కులాభివృద్ధి ధన ధాన్య సమృద్ధి దీర్ఘాయు మహాఐశ్వర్య మంగళాభ్యుదయ సుఖ సంపదాది కల్పోప్త ఫలసిద్ధయే అస్మిన్ మకర సంక్రమణ పుణ్యకాలే బ్రాహ్మణాయ (అముక) దానం కరిష్యే: దానం వస్తువుతో పాటు దక్షిణ కూడా ఇవ్వాలి. శుభ ఫలం పొందుతారు.

**శుభం భవంతు .....**

**భవదీయుడు**
**శ్రీ నిఖిల్ చేతనాకేంద్రం హైదరాబాద్ (తెలంగాణ)**
మొబైల్ - 93910 29811, 9849069834.